RNI. No. TELTEL /2022/ 89348




మన వార్తలు.. మన సమాచారం.. మన విశేషాల మాగాణ.. మన..

# తెలంగాణ అవతరణ

ఆత్మ గౌరవ అక్షర సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 4 సంచిక : 100 | పెద్దపల్లి | ఎడిటర్ : పి. రామకృష్ణ | శుక్రవారం, ఏప్రిల్.03, 2026 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

## కేసీఆర్ కుటుంబానికి
# కాళేశ్వరం 'ఏటీఎం'

### రాజ్యసభలో బీఆర్ఎస్‌పై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి) కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాళేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు.వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు.

# ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి

### ఈ నెలాఖరులోపు రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు:



**హైదరాబాద్,ఏప్రిల్,02:** ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా ప్రభుత్వం ఇది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ తీసుకువచ్చిన ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పినట్లుగానే చేశామన్నారు. ఇవాళ రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మిఠాయిపల్లిలో ఇవాళ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి.. రైతులకు, భూయజమానులకు భరోసా, అండగా ఉండేలా భూభారతి తీసుకువచ్చామన్నారు. ట్రైనింగ్ ఇచ్చి లైసెన్స్ సర్వేయర్లను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రతి మండలానికి స్పేర్?లో ఉండేలా రోవర్లు అందుబాటులోకి తీసుకురాబోతున్నామ్నారు.రాష్ట్రంలోని ఐదు మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టర్ ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. దీంతో రిజిస్ట్రేషన్?తో పాటు సరిహద్దులతో కూడిన మ్యాప్?తో పాటు భూదార్ నంబర్ కేటాయించబోతున్నామన్నారు. ఈనెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరుగుతుందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామన్నారు. కాగా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టర్ ను పైలట్ ప్రాజెక్టు కింద ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో దీన్ని అమలు చేయబోతున్నారు.

## భారత నౌకలకు డోకా లేదు..
# హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక ప్రకటన



ఇజ్రాయెల్, అమెరికాతో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కీలకమైన హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఆంక్షలు విధించిన ఇరాన్.. భారత్‌కు కీలక హామీ ఇచ్చింది. "భారత మిత్రులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదు. వారు సురక్షితంగా ఉన్నారు" అని భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం గురువారం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటించింది. ఈ భరోసాతో భారత్ కాస్త ఊపిరి పీల్చుకుంది. ప్రపంచంలోని 20 శాతం ఇంధన రవాణా జరిగే హర్మూజ్ జలసంధి ఇరాన్ నియంత్రణలో ఉంది. ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్, అమెరికాతో వివాదం మొదలైనప్పటి నుంచి ఇరాన్ ఈ మార్గంలో రాకపోకలను దాదాపు నిలిపివేసింది. అయితే భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్థాన్ వంటి స్నేహపూర్వక దేశాల నౌకలను మాత్రమే అనుమతిస్తున్నట్లు ఇరాన్ స్పష్టం చేసింది. ఈ దిగ్బంధనం వల్ల భారత్ సహా పలు దేశాలకు ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే 8 భారత నౌకలు హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి. వీటిలో అనే రెండు ఎల్‌పీజీ క్యారియర్లు ఉన్నాయి. 94,000 టన్నుల ఎల్‌పీజీ భారత్‌కు చేరింది. అయితే, భారత్‌కు రావాల్సిన ఎల్‌పీజీ, ముడిచమురు, ఎల్ఎన్‌జీతో కూడిన మరో 19 నౌకలు ఇంకా అక్కడే చిక్కుకుపోయాయని అధికారులు తెలిపారు. ఇటీవల జరిగిన మంత్రిత్వ శాఖల సమావేశంలో షిప్పింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఈ వివరాలు వెల్లడించారు. చిక్కుకున్న నౌకల్లో భారత్‌కు చెందినవి 9 ఉండగా, విదేశీ జెండాలతో భారత్‌కు వస్తున్నవి 10 ఉన్నాయని ఆయన వివరించారు. ఈ సంక్షోభం కారణంగా మొత్తం 500 నౌకలు జలసంధిలో నిలిచిపోయినట్లు సమాచారం.

## 15 రోజులు బెంగాల్లోనే ఉంటా..
# సర్కార్‌ను గద్దె దించుతాం

### మమతకు సవాల్ విసిరిన అమిత్‌షా



**కోల్‌కతా,ఏప్రిల్,02:** 15 రోజుల పాటు బెంగాల్‌లోనే ఉంటానని.. మమత సర్కార్‌ను గద్దె దించుతామని అమిత్ షా సవాల్ విసిరారు. సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమానికి అమిత్ షా హాజరయ్యారు. అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి అమిత్ షా మాట్లాడుతూ.. తాను రాబోయే 15 రోజుల పాటు బెంగాల్‌లోనే ఉంటానని కీలక ప్రకటన చేశారు. మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని రాష్ట్ర ప్రజలు ఇప్పుడు నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. సువేందు అధికారి నామినేషన్ కోసమే ప్రత్యేకంగా బెంగాల్‌కు వచ్చానని.. సువేందు విజయం బెంగాల్‌లో మార్పునకు పునాది వేస్తుందన్నారు. గతసారి నందిగ్రామ్‌లో ఓడిపోయిన మమతా బెనర్జీ.. ఈసారి భవానీపూర్‌తో పాటు యావత్ బెంగాల్‌లోనూ ఓడిపోతారని జోస్యం చెప్పారు. సువేందు అధికారి నామినేషన్ బెంగాల్‌లో టీఎంసీ పతనానికి నాంది అని అన్నారు. ఈసారి నందిగ్రామ్ ప్రజలు చరిత్రను పునరావృతం చేసి మమతా బెనర్జీని అధికారం నుంచి గద్దె దించుతారని ధీమా వ్యక్తం చేశారు. తాను బెంగాల్ రాష్ట్రమంతా పర్యటించానని, తాను వెళ్లిన ప్రతిచోటా ఒకే స్వరం విన్నానని పేర్కొన్నారు. మమతా బెనర్జీకి వీడ్కోలు పలకండి. ప్రభుత్వానికి వీడ్కోలు పలకండి. మమతా బెనర్జీకి గుడ్ బై చెప్పండి అనే ఒకే స్వరం మాత్రమే తనకు వినిపించిందని పేర్కొన్నారు. దోపిడీ, గూండాయిజంతో బెంగాల్ ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఆరోపించారు. తరచుగా జరుగుతున్న బాంబు పేలుళ్లు, నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతోందన్నారు. టీఎంసీ ప్రభుత్వం చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తోందని.. దీంతో రాష్ట్ర జనాభా స్వరూపాన్ని మారుస్తోందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగాన్ని నిర్మూలించి.. నూతన అభివృద్ధిని తీసుకువస్తామని..తద్వారా బెంగాల్ తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందగలదని అమిత్ షా యువతకు హామీ ఇచ్చారు.

# బెంగాల్‌లో రాష్ట్రపతి పాలనకు బీజేపీ కుట్ర..

### -మమతా విమర్శలు..



కోల్‌కత్తా, ఏప్రిల్ 2:ఎన్నికల ముందు బెంగాల్ రాజకీయాలు ఉద్రిక్తంగా మారాయి. మాల్దా జిల్లాలో న్యాయాధికారులను గంటల తరబడి బంధించడంపై సుప్రీంకోర్టు రాష్ట్రాన్ని తీవ్రంగా మందలించింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో పేర్లను తొలగించడంపై మొదలైన వివాదం ముట్టడి వరకు వెళ్లింది. సుప్రీంకోర్టు ఈ ఘటనపై తీవ్ర నిరాశను వ్యక్తం చేస్తూ.. పశ్చిమ బెంగాల్ రాజకీయంగా అత్యంత విభజించబడిన రాష్ట్రంగా పేర్కొంది. మాల్దా జిల్లాలోని ఒక గ్రామంలో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పై పని చేస్తున్న న్యాయాధికారులపై జరిగిన దాడి అనంతరం సుప్రీంకోర్టు ఈ తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. ఈ ఘటనపై బెంగాల్ సీఎం, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ స్పందించారు. సాగర్‌దిఘిలో జరిగిన ఒక బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ.. ఈ ఘటనతో ప్రభుత్వానికి సంబంధం లేదని, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో ఆగ్రహావేశాలే దీనికి కారణమని ఆమె పేర్కొన్నారు. న్యాయాధికారుల్ని ముట్టడించిన వ్యక్తులు ఎవరో తనకు తెలియదని, నా చేతిలో ఎలాంటి అధికారము లేది, శాంతిభద్రతలతో సహా అన్ని అధికారాలను వారు లాగేసుకున్నారని ఆమె అన్నారు. మాల్దాలో జరిగిన ఘటన బీజేపీ కుట్రలో భాగమని ఆమె ఆరోపించారు. ఓటమి భయంతో ఈ నెలలో జరగాల్సిన ఎన్నికల్ని రద్దు చేయింది, బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని ప్లాన్ చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికల సంఘంపై విమర్శలు చేస్తూ.. శాంతిభద్రతల్ని తమ నియంత్రణలో ఉంచుకోవాలని భావించి, చివరకు విఫలమయ్యారని, న్యాయాధికారులకు రక్షణ కల్పించలేకపోయారని అన్నారు.

## రాజ్యసభకు అమరావతి చట్టబద్ధత బిల్లు
## సురేశ్‌రెడ్డి,కిషన్ రెడ్డిల మధ్య వాగ్వాద



న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:అమరావతి చట్టబద్ధత బిల్లు పై రాజసబ లో సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంగా తెలంగాణ ఎంపీలు సురేశ్ రెడ్డి, కిషన్ రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. విభజన తీరుపై బీజేపీ తరచుగా విమర్శలు చేస్తోందని సురేశ్ రెడ్డి వ్యాఖ్యానించారు. తల్లిని చంపి బిడ్డను తీశారన్నారని తెలిపారు. దీనిపై సమాధానం చెప్పాల్సిన సమయం ఇది అని సురేశ్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రాలు వేరైనప్పటికీ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉందామని కేసీఆర్ సైతం చెప్పారని సురేశ్ రెడ్డి గుర్తు చేశారు. ఏపీ రాజధాని అమరావతికి కేసీఆర్ మద్దతు తెలిపారని చెప్పారు. దేశంలోనే తెలంగాణ ను కేసీఆర్ నెంబర్ వన్‌గా నిలబెట్టారన్నారు. తెలంగాణ మండలాలను ఏపీ(గాజూ)లో విలీనం చేస్తూ కనీసం చర్చ కూడా పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం సాయం చేయకపోయినా కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి చూపించామని సురేశ్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సత్యదూరమన్నారు. 2 రాష్ట్రాలను కేంద్రం సమంగా చూడాలని రాజ్యసభలో సురేశ్ రెడ్డి సూచించారు. మేడిగడ్డ రెండు పిల్లర్లు కూలితే ప్రాజెక్టు పనికి రాదంటున్నారని సురేశ్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

# దళపతి విజయ్ ర్యాలీలో మరోసారి గందరగోళం!



తమిళ వెట్రి కళగం (ఎఖ) అధినేత, సినీ నటుడు విజయ్ రాజకీయ ప్రస్థానంలో భద్రతా లోపాలు, క్రౌడ్ మేనేజ్‌మెంట్ సమస్యలు తలనొప్పిగా మారుతున్నాయి. తాజాగా తిరుచిరాపల్లి ఈస్ట్ అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసేందుకు విజయ్ భారీ ర్యాలీతో తరలివచ్చారు. ఈ క్రమంలో జరిగిన తోపులాట, ఉద్రిక్త పరిస్థితులు తీవ్ర కలకలం రేపాయి. వివరాల్లోకి వెళితే.. విజయ్ నామినేషన్ వేసేందుకు వస్తున్నారన్న సమాచారంతో వేలాది మంది అభిమానులు ఒక్కసారిగా తిరుచిరాపల్లి వీధుల్లోకి చేరారు. ఆయన కాన్వాయ్ కదులుతుండగా, అభిమానులు వాహనాలను చుట్టుముట్టారు. జనసందోహాన్ని నియంత్రించడం పోలీసులకు కష్టతరంగా మారింది. విజయ్ కారును తాకేందుకు, ఆయనను దగ్గర నుంచి చూసేందుకు అభిమానులు పోటీ పడటంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ తోపులాట మధ్య ఒక దురదృష్టకర సంఘటన చోటు చేసుకుంది. క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా కాన్వాయ్ ముందుకు వెళ్తున్న సమయంలో, పార్టీ కీలక నేత అర్జున్ కారు ఒక పోలీసు అధికారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ పోలీసు అధికారికి గాయాలయ్యాయి. వెంటనే అలర్ట్ అయిన సిబ్బంది, అక్కడే ఉన్న అంబులెన్స్‌లో సదరు పోలీసు అధికారికి ప్రాథమిక చికిత్స అందించారు. విజయ్ సభల్లో లేదా ర్యాలీల్లో ఇలాంటి గందరగోళ పరిస్థితులు కలవరపెడుతున్నాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో కరూర్‌లో జరిగిన బహిరంగ సభలో భారీ తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో సుమారు 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం అప్పట్లో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మళ్ళీ ఇప్పుడు నామినేషన్ ర్యాలీలో కూడా క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యం చెందడంపై విమర్శలు వస్తున్నాయి. భారీ ప్రజాదరణ ఉన్న నేతలు బహిరంగంగా తిరుగుతున్నప్పుడు పార్టీ యంత్రాంగం, పోలీసులు మరింత పకడ్బందీగా వ్యవహరించకపోతే, మరిన్ని అవాంఛనీయ సంఘటనలు జరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# దిగి వచ్చిన పౌల్ట్రీ కంపెనీలు



హనుమకొండ: చికెన్ సెంటర్ల బంద్ విజయవంతమైంది. బంద్ దెబ్బకు పౌల్ట్రీ కంపెనీలు దిగివచ్చా యి. బర్డ్ ధరను రూ.185 నుంచి రూ.125కి తగ్గించాయి. చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఇచ్చే మార్జిన్‌ను గతంలో మాదిరిగానే కిలోకు రూ.15, ఆ పైన మార్జిన్ ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. దీనితో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చికెన్ సెంటర్ల నిర్వా హకులు బంద్‌ను విరమించుకోవాలని నిర్ణయించుకున్నట్టు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల వెంకటేశ్వర్లు తెలిపారు. బంద్ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. బంద్‌ను విజయవంతం చేసినందుకు చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.చికెన్ సెంటర్ల బంద్‌తో నాటు కోళ్లకు డిమాండ్ పెరిగింది. బ్రాయిలర్ కోళ్ల అమ్మకాలు లేకపోవడంతో మాంసం ప్రియులు నాటు కోళ్లను ఎక్కువగా కొనుగోలు చేయడం కనిపించింది. నాటు కోడి రేటు ఎక్కువగా ఉం టుంది కనుక సాధారణ రోజుల్లో వీటి అమ్మకాలు తక్కువగా ఉంటాయి. నాటు కోళ్లను ఇష్టపడేవారు మాత్రమే వీటిని కొనుగోలు చేస్తా రు. బంద్‌తో నాటు కోళ్ల పెంపకం దారులు వీటిని మార్కెట్‌కు తరలించారు. సాధారణ ధరకన్నా కాస్త ఎక్కువైనా కొనుగోలు చేశారు.చికెన్ సెంటర్ల బంద్‌తో మాంసం విక్రయాలు కూడా 20 నుంచి 25 శాతం పెరిగినట్టు మాంసం విక్రయదారులు తెలిపారు. బుధవారం నుంచి చికెన్ సెంటర్ల బంద్ జరుగుతున్న దృష్ట్యా ముందే మేల్కొన్న మాంసం విక్రయదారులు కాస్త ఎక్కువగానే జీవాలను కోసి ఉదయం నుంచే సిద్ధంగా ఉంచారు. చికెన్ అమ్మకాలు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా మాంసం కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది మొగ్గు చూపారు.

# సంపాదకీయం

## స్వశక్తితో శత్రుదేశాలకు చెక్

ఆపరేషన్ సిందూర్ తర్వాత స్వశక్తి పెంచుకోవడంపై భారత్ దృష్టి పెట్టింది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా సైన్యానికి అవసరమైన అత్యాధునిక ఆయుధాలను తయారు చేస్తోంది. ఇటీవల కేంద్రం బడ్జెట్‌ను కూడా లక్ష కోట్లు అదనంగా కేటాయించింది. మరోవైపు అత్యవసర పరిస్థితిలో విమానాలు ఎక్కడైనా దిగేందుకు వీలుగా జాతీయ రహదారులను నిర్మిస్తోంది. నరేంద్రమోదీ స్టైలే వేరు.. ఎవడికి ఎక్కడ చెక్ పెట్టాలో.. ఎవరిని ఎలా అణచివేయాలో ఆయనకు తెలిసినంత ఎవరికీ తెలియదు. దేశం కోసం ఆయన ఏమైనా చేస్తారు. దేశం ఫస్ట్ నినాదాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తారు. తనను ద్వేషించినా, ధూషించినా పట్టించుకోరు. సంపాదించాలనే యావ లేని వ్యక్తి. గతంలో చైనాకు లొంగిపోయాడని కాంగ్రెస్ మోదీపై ఆరోపణలు చేసింది. ఇక అంబానీ అదానీకి దోచి పెడుతున్నాడని ఆరోపిస్తోంది. గతంలో రఫేల్ కొనుగోలుపైనా రాద్ధాంతం చేసింది కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అంటే 2014కు ముందు ఈశాన్యరాష్ట్రం ఉగ్రవాదం, వేర్పాటువాదం, సదుపాయాల లేమి. అభివృద్ధి రాహిత్యం వంటి సమస్యలు ఉండేవి. ఇక వేర్పాటు వాదం బలంగా ఉండేది. బోడోలాండ్, మణిపూర్‌లో ఉగ్రవాద సంస్థలు పనిచేయడం జరిగేది. మోదీ వచ్చాక ఆయన దేశ సరిహద్దును ఒక వంతెనగా మార్చారు. ఆగ్నేయాసియా దేశాలకు రాకపోకలు సాగించడానికి, సంబంధాలు మెరుగుపరచడం, ఇచ్చిపుచ్చుకోవడానికి ఈశాన్య భారత్‌ను బ్రిడ్జిగా చూశారు. ఇదే సమయంలో ఈశాన్య రాష్ట్రాల్ల అభివృద్ధి పనులు చేపట్టారు. రోడ్లు, రైలు మార్గాలు నిర్మించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న వేర్పాటు వాదం తొలిపోయేలా చేశారు. ఇక మన దేశంలో మనపైనే బాంబులు కురిపించిన ప్రాంతం..సియాచెన్? కశ్మీర్‌కు 2 వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న ద్వీపం. గతంలో దీనిపై చైనా ఆధిపత్యం చెలాయించింది. బెదిరిస్తూ.. వాడుకుంది. మోజాంబిక్ ఛానల్‌కు కీలకమైన సియాచెల్స్‌లో ఇప్పుడు మోదీ చక్రం తిప్పబోతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సియాచెన్‌కు 175 మిలియన్ డాలర్ల ఆర్థికసాయం ప్రకటించారు. అక్కడ నావీ బేస్ ఏర్పాటు చేయబోతున్నారు. భారత్ ఆర్థికసాయంతో గృహ నిర్మాణం, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ఉన్నాయి. మోజాంబిక్ ఛానెల్ వైపు చైనా షిప్పింగ్ రాకపోకలను గమనించేలా భారత నేవీ బేస్ ఏర్పాటు అవుతుంది. గతంలో చైనా బెదిరింపులు విఫలమైన నేపథ్యంలో ఈ అడుగు వ్యూహాత్మకం. చైనా భారత చుట్టూ నౌకల మోహర్ వేస్తుంటే, సియాచెన్ బేస్ దాని ఆధిపత్యాన్ని ఎదుర్కొంటుంది. ఇది హిందూ మహాసముద్రంలో భారత పత్రిక స్థిరపడుతుందన్న సంకేతం. మోదీ దీర్ఘకాలిక దృష్టితో ఆర్థిక సహాయం ద్వారా మిత్రత్వాలు పెంచుకుంటూ, రక్షణ ప్రాంగణాన్ని బలోపేతం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇండో?పసిఫిక్ ప్రాంతంలో భారత ఆధిపత్యం పెరుగుతుందిమూడేళ్ల క్రితం ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించిన రహదారులపై విమానాల ల్యాండింగ్ విజయవంతంగా నిర్వహించింది. తాజాగా భారత వైమానిక దళం (ఐఏఎఫ్) అస్సాం మోరాన్‌లో ఎన్‌హెచ్ ?127పై యుద్ధ విమానాల ల్యాండింగ్ ట్రయల్స్ విజయవంతం చేసింది.ఁ కూడా ఉపయోగపడుతుంది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆధునికీకరణలో ఇదో మైలురాయి. భారతదేశంలో 10కిపైగా ఈఎల్ఎఫ్‌లు రానున్నాయి. ఈశాన్యలో మొదటిది మోరాన్. స్వదేశీ టెక్నాలజీతో అభివృద్ధి చేసి ఆత్మనిర్భర్ భారత్‌కు దోహదపడుతుంది. చైనా ప్రపంచ బౌద్ధులను తన వలయంఈశాన్య భారతదేశంలో మొదటి ఈఎల్ఎఫ్‌గా, సుఖోయ్, రాఫెల్ వంటి యుద్ధ విమానాలు ఇక్కడ నిలిచే సామర్థ్యం ప్రదర్శించాయి. ఇది దేశ రక్షణ వ్యవస్థకు కీలకం. యుద్ధ సమయంలో ఎయిర్‌స్ట్రిప్‌లు దెబ్బతిన్నప్పుడు హైవేలను రన్‌వేలుగా దిగడానికి వీలుగా నిర్మించారు. అస్సాం 4.2 కి.మీ. భాగం 4?లేన్ రూపంలో నిర్మించారు. ప్రభుత్వ భవనాలు, సైనిక కార్యకలాపాలకు ఉపయోగపడుతుంది. ప్రధాని మోదీ నేరుగా హైవేపై ల్యాండ్ చేసి ప్రారంభించనున్నారు. ఈశాన్య రాజకీయ, వ్యూహాత్మక కేంద్రం. చైనా, మయన్మార్ సరిహద్దుల సమీపంలో ఈ ఈఎల్ఎఫ్ యుద్ధ సామర్థ్యాన్ని పెంచుతుంది. విపత్తు సమయంలో రిలీఫ్ పనులకు కూడా ఉపయోగపడుతుంది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆధునికీకరణలో ఇదో మైలురాయి. భారతదేశంలో 10కిపైగా ఈఎల్ఎఫ్‌లు రానున్నాయి. ఈశాన్యలో మొదటిది మోరాన్. స్వదేశీ టెక్నాలజీతో అభివృద్ధి చేసి ఆత్మనిర్భర్ భారత్‌కు దోహదపడుతుంది. చైనా ప్రపంచ బౌద్ధులను తన వలయంలోకి తీసుకునే ప్రయత్నం చేస్తోంది. మోదీ దీనికి సమర్థవంతమైన సమాధానం ఇచ్చారు. ఈశాన్యాన్ని గ్లోబల్ బౌద్ధ టూరిజం కేంద్రంగా మార్చి, థాయ్‌లాండ్, వియత్నాం వంటి దేశాలతో భాగస్వామ్యం పెంచారు. రహదారుల అభివృద్ధి, పర్యాటక ఆహ్వానం ద్వారా ఆర్థిక ఉత్తేజనం,ఁ కూడా ఉపయోగపడుతుంది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆధునికీకరణలో ఇదో మైలురాయి. భారతదేశంలో 10కిపైగా ఈఎల్ఎఫ్‌లు రానున్నాయి. ఈశాన్యలో మొదటిది మోరాన్. స్వదేశీ టెక్నాలజీతో అభివృద్ధి చేసి ఆత్మనిర్భర్ భారత్‌కు దోహదపడుతుంది. చైనా ప్రపంచ బౌద్ధులను తన వలయంభద్రతా స్థిరత్వం సాధించారు. మోదీ చదరంగం ఈశాన్యాన్ని సమస్యా ప్రాంతం నుంచి అవకాశ కేంద్రంగా మార్చింది. టూరిజం ఆదాయం, ఉపాధి అవకాశా లు, అంతర్జాతీయ సంబంధాలు బలపడటం ద్వారా దేశ ఐక్యత బలపడింది. ఇది కేవలం ప్రాంతీయ మార్పు కాదు గ్లోబల్ డిప్లొమసీలో భారత్ ఆధిక్యానికి ముఖ్య రక్షణ. రఫేల్, సుఖోయ్‌వంటి భారీ విమానాలకు సరిపోతుంది.

## వేసవి ఆరోగ్య జాగ్రత్తలపై జిడికె-11వ గనిపై అవగాహన

తెలంగాణ అవతరణ, గోదావరిఖని, ఏప్రిల్ 02:సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీఎం లలిత్ కుమార్ ఆదేశాల మేరకు రామగుండం ఏరియా హాస్పిటల్ ఏసిఎంఓ డాక్టర్ అంబికా ఆధ్వర్యంలో గురువారం జిడికె-11వ గని వద్ద "వేసవి కాలంలో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు" గురించి ఆరోగ్య ఆదికారి డాక్టర్ కె.పద్మ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. పద్మ మాట్లాడుతూ ఎండాకాలంలో వడదెబ్బ తలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, వడదెబ్బ యొక్క ప్రథమ చికిత్స గురించి వివరించారు. వేసవికాలంలో నీరు ఎక్కువగా తీసుకోవాలని, మజ్జిగ నిమ్మరసం ఓఆర్ఎస్ వంటి ద్రవాలు సేవించాలని, ఎండలోకి వెళ్లాల్సి వచ్చినప్పుడు టోపీ లేదా తలపాగా లేదా గొడుగు, ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. వేసవి కాలంలో శీతల పానీయాలు, మరియు మద్యం సేవించడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది అని చెప్పారు. తాజా పళ్ళు కూరగాయలు బీన్స్ వంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. ధూమపానం మరియు మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



చిలుక శ్రీనివాస్ గని ఏజెంట్, బి. రాందాస్ గ్రూప్ ఇంజనీర్, బి. మల్లేశం గని మేనేజర్, డి.రాకేష్ పిట్ ఇంజనీర్ ,. రవీందర్ సంక్షేమ అధికారి, నాయిని శంకర్ పిట్ సెక్రెటరీ ఇతర అధికారులు సూపర్ వైసర్ లు ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిడికె-1,3వ గనిలో అభినందన సభ



తెలంగాణ అవతరణ, గోదావరిఖని, ఏప్రిల్ 02:సింగరేణి ఆర్జీ-1 పరిధి జిడికె 1,3 ఇంక్లైన్ గనిలో ఏజెంట్ ఎల్ రమేష్, మేనేజర్ సుధీర్ జక్కులవార్ నాయకత్వంలో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతా 80% శాతం వచ్చిన సందర్భముగా గురువారం అభినందన సభ ఏర్పాటు చేసి గని ఉద్యోగులందరికీ అభినందనలు తెలియపరచడం జరిగినది. తరువాత ఉద్యోగులు రక్షణ తో కూడిన పనివిధానాల గురించి తెలియపరచడం జరిగినది. అలాగే వచ్చే సంవత్సరానికి గాను 100% ఉత్పత్తి రావడానికి లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని వారిని ప్రోత్సహించారు. ఉద్యోగులందరూ కృషి తో పనిచేయాలని చెప్పినారు. ఈ సందర్భముగా ఉద్యోగులందరికీ స్వీట్స్ పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ యన్ శ్రీను, పిట్ సెక్రటరి యు తిరుపతి, సూపర్ వైజర్స్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బొగ్గు రవాణా లక్ష్యాన్ని సాధించిన సి.ఎస్.పి-1 ఉద్యోగులను అభినందించిన ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్

తెలంగాణ అవతరణ, గోదావరిఖని, ఏప్రిల్, 02:సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ సి.ఎస్.పి లో బొగ్గు రవాణా లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ డిపార్ట్మెంట్ అధికారుల ను ఉద్యోగులను , కార్మికుల ను అభినందించారు. గురువారం వన్ సి.హెచ్.పి లో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సి.హెచ్.పి లో గత దశాబ్ద కాలంగా జరగని బొగ్గు రవాణా రికార్డ్ ను 2025-2026లో అధిగమించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. 2015-2016 లో 1322 రేకుల ద్వారా 51 లక్షల రవాణా చేస్తే 2025-2026 లో 1376 రేకుల ద్వారా 55 లక్షల బొగ్గు రవాణా చేసి అల్ టైం రికార్డు సృష్టించారని ఆయన తెలిపారు. అంతే కాకుండా నెలవారిగా కూడా మార్చి నెలలో 147 రేకుల ద్వారా 5 లక్షల 85 వేల టన్నుల రవాణా చేసి ఇంతకు ముందు ఉన్న రికార్డు (135 రేకులు, డిసెంబర్ 25) ను అధిగమించడం జరిగిందని, ఇది అధికారుల, ఉద్యోగుల, కార్మికుల సమిష్టి కృషి అని ఆయన వారిని అభినందించారు. అదేవిధంగా అత్యదిక స్థాయిలో బొగ్గు రవాణా కు సహకరించిన రామగుండం రైల్వే ఏరియా ఆఫీసర్ అక్షయ్ కుమార్ పాటిల్ , స్టేషన్ సూపరింటెండెంట్ మునిరాం



మీనా లకు జి.ఎం ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఇదే స్ఫూర్తిని భవిష్యత్లో కొనసాగించి అత్యున్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో డిపార్ట్మెంట్ అధికారులు శ్రీనివాస్, జశ్వంత్, ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ భగవద్గీత పోటీలలో శ్రీ రామ విద్యానికేతన్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు



తెలంగాణ అవతరణ, గోదావరిఖని, ఏప్రిల్ 02: అంతర్జాతీయ సంస్థ ఇస్కాన్ ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత వేల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్ ఆన్లైన్ భగవద్గీత పోటీలలో శ్రీరామ విద్యానికేతన్ విద్యార్థులు శివతేజ, శాన్విత్, శ్రీహర్ష, ఆశిష్ పాల్గొని ప్రశంస పత్రాలు పొందారు. ఈ సందర్భంగా ఇస్కాన్ ప్రతినిధి ప్రేమదాస్ చైతన్య మాట్లాడుతూ భగవద్గీత భారతీయసంస్కృతి గొప్పతనాన్ని భావితరాలకు తెలిపేందుకు తాము నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. వీరిని పాఠశాల కరస్పాండంట్ సూర్యదేవర వెంకటేశ్వర్ రావు, ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు, పేరెంట్స్ అభినందించారు.

## మల్లికార్జున్ నగర్ నాలాపై అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించండి

### - మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే రాజ్ టాకూర్ ఆదేశాలు

తెలంగాణ అవతరణ, గోదావరిఖని, ఏప్రిల్ 02:గోదావరిఖని మేధర్బస్తీ, కూరగాయల మార్కెట్ ఏరియా, మల్లికార్జున్ నగర్ ప్రధాన కాలువలపై వెలసిన అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశించారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగశీగా గురువారం రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామితో కలిసి 39 వ డివిజన్ శివాజీ నగర్ , కూరగాయల మార్కెట్, మల్లికార్జున్ నగర్ బ్రిడ్జ్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొందల గడ్డ గా మారిన రామగుండంను నవ నిర్మాణీ చేస్తున్న క్రమంలో కాలువలు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా స్వచ్ఛ మైన నగరంగా రూపొందించడానికై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని పాలక వర్గం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని అన్నారు. వర్షాకాలంలోపు నగరంలోని అన్ని డ్రెయిన్ లలో పూడిక తొలగించాలని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ గా కొనసాగాలని అన్నారు. రామగుండం నగరం అభివృద్ధి చెందుతున్న క్రమంలో ప్రజలు వలస వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు. నగరం లోని మారుమూల నుండి సిటీ సెంటర్ వరకు 25 నిమిషాల్లో చేరుకునేలా రోడ్లన్నీ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సకల వసతులతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెంపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గత పదేళ్లుగా కాలువల్లో పూడిక తొలగించకుండా



పేరుకుపోయిన నేపథ్యంలో వర్షాకాలంలో వరదలు, అంటువ్యాధులు ప్రబలడం, దుర్వాసనతో కాలువల చుట్టు ప్రక్కల నివసిస్తున్న వారు ఇబ్బందులు పడుతుండడంతో ప్రథమ ప్రాధాన్యతగా కాలువలలో పూడిక తొలగింపు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నగరంలో అన్ని కాలువల్లో సంపూర్తిగా పూడిక తొలగించేవరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని అన్నారు. మార్కెట్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ముందే చెప్పినట్టుగా రెండు చెత్త డబ్బాలు ప్రతి దుకాణం ముందు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కూరగాయల మార్కెట్ ప్రక్కన ఉన్న కాలువ లో పూడిక తొలగించడంతో పాటు ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తిప్పారపు మానస, నాయకులు తిప్పారపు శ్రీనివాస్ తో పాటు పలువురు కార్పొరేటర్లు నెలకంటి రాము, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్ ఇ గురువీర ఇ ఇ రామన్ , టి పి ఎస్ నవీన్, డి ఇ లు, ఎ ఇ లు పాల్గొన్నారు

## శ్రీ రామ విద్యానికేతన్ లో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం



తెలంగాణ అవతరణ, గోదావరిఖని, ఏప్రిల్, 02:అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీ రామ విద్యా నికేతన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సూర్య దేవర జ్యోతి పాఠశాల లోని గ్రంథాలయంలో గల వివిధ రకాల పుస్తకములను విద్యార్థులకు అందజేసి వారిలో పఠనా నైపుణ్యాలను పెంపొందించడానికి చాలా సూచనలు చేసారు. పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తకం యొక్క ప్రాధాన్యత ఈ విధంగా వివరించారు. "అమ్మలా లాలించి, నాన్నలా ఆదరించి, గురువులా దారి చూపించి, స్నేహితుడిలా హితవు చెప్పేదే పుస్తకం". "పిల్లలకు మనం ఇవ్వగలిగే నిజమైన ఆస్తి మంచి పుస్తకాలు. అవే వారిని గొప్ప వ్యక్తులుగా మారుస్తాయి". ఇండ్లలో సెల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించి పుస్తక పఠనం పైన ఆసక్తిని పెంచాలని తల్లి దండ్రులకు సూచించారు. తరగతి గదిలో కూడా పిల్లలకు పుస్తక పఠనం పైన సమయం ఎక్కువ కేటాయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర రావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి

కొల్లాపూర్: కొల్లాపూర్ మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ప్రారంభించారు. ముందస్తుగానే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. మొక్కజొన్నకు కనీస మద్దతు ధరగా రూ. 2400 చెల్లిస్తూ, రైతులకు చెల్లింపులు తక్షణమే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. మొక్కజొన్నకు కనీస మద్దతు ధరగా రూ. 2400 చెల్లిస్తూ, రైతులకు చెల్లింపులు తక్షణమే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు. అలాగే, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు నిరంతరం కొనసాగించాలని, మార్కెట్ యార్డ్‌లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని, సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం, వైస్ చైర్మన్ రహీమ్ పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపుల నరసింహ కౌన్సిలర్లు వంగ అనూష రాజశేఖర్ రెడ్డి, సుజాత,బోరెల్లి మహేష్, పెబ్బేటి శేఖర్, సింగిల్ విండో సీఈఓ శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వంగా రాజశేఖర్ గౌడ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ లో మొదటి కాటరాక్ట్ సర్జరీ సక్సెస్

తెలంగాణ అవతరణ, గోదావరిఖని, ఏప్రిల్ 02:గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో మొదటి ఓటీ కాటరాక్ట్ సర్జరీ సక్సెస్ అయ్యింది. కంటి వైద్య నిపుణులు డాక్టర్ కృపా, డాక్టర్ గోపి కృష్ణ ఈ సర్జరీ నిర్వహించారు. ఎన్టిపీసీ శాలపల్లికి ఎస్టీ కాలనీకి చెందిన కుడిమెట లక్ష్మికి కంటి వైద్య నిపుణుల బృంద కాటరాక్ట్ సర్జరీ చేసి డిశ్చార్జ్ చేశారు. ఆసుపత్రిలో మొదటి కంటి సర్జరీ సక్సెస్ కావడం పట్ల వైద్య కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, దయాసింగ్, పలువురు సీనియర్ వైద్యులు రాము కంటి వైద్య నిపుణులు కృపా, గోపి కృష్ణ ను అభినందించారు.






## ప్రజల భాగస్వామ్యంతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



తెలంగాణ అవతరణ, గోదావరిఖని, ఏప్రిల్ 02:రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 47, 48, 49, 8వ డివిజన్ లలో నిర్వహించిన గ్రామ సభ "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలను శ్రద్ధగా విన్నారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో మరింత పురోగతి సాధించాలని సూచించారు. ప్రజా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం ద్వారా ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ద్వారా ప్రజలకు దగ్గరగా పాలన చేరడం, వారి అభిప్రాయాలను ప్రణాళికల్లో ప్రతిబింబించడం ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య తో పాటు కార్పొరేటర్లు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి వివరించి వార్డు సమస్యల గురించి ప్రజలతో చర్చించినా 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము






(తెలంగాణ అవతరణ ప్రతినిధి గోదావరిఖని) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభ కార్యక్రమం లో భాగంగా 38వ డివిజన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొని ప్రజా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి వివరించి వార్డు సమస్యల గురించి ప్రజలతో చర్చించినా 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలలో వార్డు సభ కార్యక్రమం 38వ డివిజన్ లోనీ మల్లికార్జున నగర్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి లిడివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమాలు ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేసి తీరుతామని త్వరలో పూర్తిస్థాయిలో డివిజన్లో రాష్ట్రంలో ఈ నియోజకవర్గంలో అన్ని సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కోటరాజు వార్డు ఆఫీసర్ సాయి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు, మహిళా అధ్యక్షురాలు కనకలక్ష్మి,, కవ్వంపల్లి కనకలక్ష్మి, వాసవి మల్లేష్, భూపెల్లి ప్రకాష్, మిరిమిడి రాకేష్, డీసీఎం రాజకుమార్, రమేష్, బొంత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభలో చామల వర్సెస్ కిషన్ రెడ్డి: మూసీ నిధులపై ఎంపీ క్లారిటీ!




**న్యూఢిల్లీ,,ఏప్రిల్,02:**లోక్‌సభ వేదికగా తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. సభలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేవనెత్తిన అంశాలపై భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధీటుగా స్పందించారు. తెలంగాణ అభివృద్ధి, అప్పులు మరియు మూసీ పునరుజ్జీవంపై కేంద్ర ప్రభుత్వ తీరును ఆయన తూర్పారబట్టారు. హైదరాబాద్ నగరాభివృద్ధిలో భాగంగా మూసీ నది పునరుజ్జీవనానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చామల స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రపంచ బ్యాంకు నుండి 500 మిలియన్ డాలర్ల రుణానికి సంబంధించి ప్రిలిమినరీ ప్రపోజల్ రిపోర్టును ఇప్పటికే సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ నివేదికను కేంద్ర సంబంధిత శాఖా మంత్రికి, నీతి ఆయోగ్‌కు సమర్పించామని, దీనిపై కేంద్రం సానుకూలం గా స్పందించి సహకరించాలని కోరారు. రాష్ట్ర అప్పులపై కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు చామల ఘాటుగా సమాధానమిచ్చారు. "గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణను అప్పుల పాలు చేసి దోచుకున్నారు. మరి ఆ పదేళ్లూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? దోపిడీ జరుగుతుంటే చర్యలు తీసుకోకుండా ఎందుకు సైలెంట్‌గా ఉన్నారు?" అని చామల నిలదీశారు. బీఆర్ఎస్ దోచుకుంటున్నప్పుడు చూస్తూ ఊరుకున్న బీజేపీ, ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడటం సరికాదని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాల దృష్ట్యా రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అండగా ఉండాలని ఆయన కోరారు. మూసీ పునరుజ్జీవం, హైదరాబాద్ మెట్రో రెండో దశ, రీజనల్ రింగ్ రోడ్డు (===) వంటి కీలక ప్రాజెక్టుల పూర్తికి కేంద్ర మంత్రులు, ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.


## తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌జీటీ భారీ ఊరట.. మూసీ సుందరీకరణకు లైన్ క్లియర్




హైదరాబాద్, ఏప్రిల్ 1:మూసీ నది పునరుజ్జీవం, సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. ఈ ప్రాజెక్టును సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తిక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ డిస్మిస్ చేసింది. దీంతో మూసీ ప్రక్షాళన పనులకు ఉన్న ప్రధాన న్యాయపరమైన అడ్డంకి తొలగిపోయినట్లయింది. అయితే, మూసీ సుందరీకరణ, గాంధీ సరోవర్ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయని కార్తిక్ రెడ్డి ఎన్జీటీలో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను విచారించిన ట్రిబ్యూనల్ పిటిషనర్ తన వాదనలకు సంబంధించి ఎటువంటి సరైన సాంకేతిక లేదా శాస్త్రీయ ఆధారాలను సమర్పించలేదని ఎన్జీటీ పేర్కొంది. కేవలం అనుమానాలతో ప్రాజెక్టును అడ్డుకోలేమని, పర్యావరణ ఉల్లంఘనలు జరుగుతున్నాయని నిరూపించడంలో పిటిషనర్ విఫలమయ్యారని ట్రిబ్యూనల్ అభిప్రాపడుతూ గాంధీ సరోవర్ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయని కార్తిక్ రెడ్డి ఎన్జీటీలో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను విచారించిన ట్రిబ్యూనల్ పిటిషనర్ తన వాదనలకు సంబంధించి ఎటువంటిపిటిషన్‌ను డిస్మిస్ చేసింది. కాగా, హైదరాబాద్ మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో మూసీ నదిని లండన్‌లోని థేమ్స్ నది తరహాలో సుందరీకరించాలని తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సుమారు రూ.50 వేల కోట్లతో భారీ ప్రాజెక్టును చేపట్టింది. అయితే, తాజాగా నేషల్ గ్రీన్ ట్రిబ్యూనల్ ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వం మూసీ సుందరీకరణ పనుల్లో వేగం పెంచే అవకాశం ఉంది. ఇందులో భాగంగా ఇప్పటికే మూసీ నదిలో మురుగునీరు కలవకుండా ఎస్టీపీ (ట్రూ)ల నిర్మాణం, నది పరివాహక ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్స్, చెక్ డ్యామ్‌ల ఏర్పాటు వంటి పనులపై అధికారులు కసరత్తు చేస్తున్నారు

## త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే.. చరిత్ర, ప్రాముఖ్యత ఇదే!






(తెలంగాణ అవతరణ ప్రతినిధి హైదరాబాద్‌బిక్రైస్తవ) సోదరులకు క్రిస్మస్ పండుగ తర్వాత అత్యంత పవిత్రమైన, ఆధ్యాత్మిక చింతనకు ప్రాధాన్యత కలిగిన రోజుల్లో గుడ్ ఫ్రైడే ఒకటి. లోక రక్షకుడిగా భావించే యేసుక్రీస్తు మానవాళి పాపాల కోసం తన ప్రాణాలనే అర్పించిన రోజును గుర్తు చేసుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారు.ఇది క్యాలెండర్లో ఒక తేదీ మాత్రమే కాదు.. ప్రతి విశ్వాసి గుండెలో కరుణ, త్యాగం, క్షమాగుణానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది. ఆ శుక్రవారం ప్రపంచం చీకటిగా మారిన వేళ జరిగిన విషాదకర సంఘటనలను గుర్తు చేసుకుంటూ, భక్తితో చేసే ప్రార్థనలు ఆధ్యాత్మిక ప్రయాణంలో ఒక మైలురాయిలాంటి అనుభూతిని కలిగిస్తాయి.బిఈ సంవత్సరం, అంటే 2026లో, గుడ్ ఫ్రైడే ఏప్రిల్ 3వ తేదీన వస్తుంది. చంద్రుడి కదలికలు, వసంతకాలంలో సంభవించే విషువత్తు ఆధారంగా ప్రతి సంవత్సరం ఈ తేదీ మారుతూ ఉంటుంది. ఈ రోజును 'గుడ్ ఫ్రైడే' అని ఎందుకు పిలుస్తారో తెలుసుకోవడం ఆసక్తికరంగా ఉ ంటుంది.బిఆయన తిరిగి వస్తాడనే నమ్మకంబిబిపాత ఆంగ్లంలో 'గుడ్' అంటేబి బి'పవిత్రమైన' లేదా 'దైవికమైన' అని అర్థం. యేసుక్రీస్తు మరణం ద్వారా మానవాళికి విముక్తి లభించిందని, ఆయన తిరిగి వస్తాడని చాలామంది నమ్ముతారు. అందుకే దీనిని పవిత్రమైన శుక్రవారంగా భావిస్తారు. మొదటి శతాబ్దంలో రోమన్ల పాలనలో ఉన్న యూదయ ప్రాంతంలో ఈ చారిత్రక సంఘటన జరిగింది. బైబిల్ ప్రకారం.. రోమన్ గవర్నర్ పొంతి పిలాతు తీర్పు మేరకు యేసుక్రీస్తును గొల్గొథా కొండపై సిలువ వేశారు. ఆ కాలంలోని క్రైస్తవులు దీనిని పండుగగా కాకుండా, ఉ పవాసాలతో దుఃఖించే రోజుగా జరుపుకునేవారు.బిఏడు మాటలను గుర్తు చేసుకుంటూ..బిబిప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఈ రోజును చాలా నిశ్శబ్దంగా, ప్రార్థనలతో గడుపుతారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయి. క్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను గుర్తు చేసుకుంటూ భక్తులు కన్నీళ్లతో ప్రార్థిస్తారు. ఈ రోజు ఉపవాసం ఉండటం, ఆర్భాటాలకు దూరంగా ఉండటం ఒక ఆనవాయితీగా వస్తోంది.బిబినిజానికి గుడ్ ఫ్రైడేతోనే అంతా అయిపోలేదు. ఈ త్యాగం వెనుక మూడు రోజుల తర్వాత ఆదివారం వచ్చే ఈస్టర్ ఉంటుంది. ఇది మరణంపై విజయం సాధించిన రోజుకు సూచనగా నిలుస్తుంది. అందుకే ఈ శుక్రవారం నాటి బాధలో కూడా ఒక ఆశ కనిపిస్తుంది. రోమన్ సామ్రాజ్యం విధించిన మరణ శిక్షను యేసుక్రీస్తు మౌనంగా భరించడం వెనుక ఉన్న కరుణ, సహనం నేటి తరానికి ఆదర్శం కావాలని పెద్దలు చెబుతుంటారు.బిబిక్రైస్తవ మతంలో 'పరిశుద్ధ వారం'లో ఈ రోజు ఒక ముఖ్యమైన ఘట్టం. అనేక దేశాలలో ఈ రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటిస్తారు.. ప్రజలు తమ ఆధ్యాత్మిక చింతనలో గడపడానికి అవకాశం కల్పిస్తారు. ద్వేషం, కోపం వంటి వాటిని విడిచిపెట్టి అందరినీ క్షమించాలనే గొప్ప సందేశాన్ని ఈ పవిత్ర శుక్రవారం మనకు తెలియజేస్తుంది. యేసు క్రీస్తు చూపిన ప్రేమ, త్యాగం, క్షమాగుణం అనే గొప్ప విలువలను ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది. ఆయన బోధనలను ఆచరించడానికి, ఆయన అడుగుజాడల్లో నడవడానికి ఈ రోజు ఒక అవకాశం.

## వ్యాపారాలు చేసే మహిళలకు వడ్డీలేని రుణాలు:మంత్రి సీతక్క



వెంకటాపూర్,ఏప్రిల్ 1:పలు రకాల వ్యాపారాలు చేసేందుకు ముందుకు వచ్చే మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతి మహిళ 'మహిళా సంఘాలలో' చేరాలని మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. వ్యాపార రంగాల్లో రాణిస్తున్న మహిళలు తమ కుటుంబాన్ని పోషించే స్థాయికి ఎదిగి ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. గురువారం వెంకటాపూర్ మండల కేంద్రంలో 10 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన మహిళ సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని పివి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో కలెక్టర్ దివాకర్ టిఎస్ తో కలిసి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 4 లక్షల 70 వేల మహిళా సంఘాల వారికి వడ్డీ లేని రుణాలను అందించి వివిధ వ్యాపారాలు చేసుకోవడానికి ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, వ్యాపారంలో భాగస్వాములైన మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల ముగిసిన మేడారం మహా జాతర సందర్భంగా 560 మంది మహిళలకు 6 వందల కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాలు అందించగా పక్షం రోజులలోనే మూడు కోట్ల 50 లక్షల రూపాయల ఆదాయాన్ని ఆర్జించారని తెలిపారు. ప్రస్తుత కాలంలో కల్తీ పాలు అమ్మకాలు జరుగుతున్న ఈ సందర్భంలో స్వచ్ఛమైన పాలు అందే విధంగా రానున్న రోజుల్లో మహిళా సంఘాల వారికి గేదెలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందని, సేకరించిన పాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో సద్వినియోగం చేసుకుంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టిన లబ్ధిదారులు వేగవంతంగా పనులు చేయాలని, ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ముందస్తుగా ప్రతి ఒక్కరికీ లక్ష రూపాయల చొప్పున జిల్లాలో 12 కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగిందని వివరించారు.


## కేరళలో యూడీఎఫ్ మేనిఫెస్టో రిలీజ్.. కేరళం సీఎంకు రేవంత్ రెడ్డి చాలెంజ్



కేరళం,ఏప్రిల్ 2: తెలంగాణలో కేసీఆర్ ఫ్యామిలీకి, కేరళలో విజయన్‌కు పెద్ద తేడా లేదని, పదేళ్లలో అటు తెలంగాణను కేసీఆర్, ఇటు కేరళను విజయన్ భ్రష్టు పట్టించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. 2023 డిసెంబర్‌లో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించామని, ఈ నెలలో కేరళలో కూడా పదేళ్ల పాటు ఉండేలా యూడీఎఫ్ ప్రభుత్వం రాబోతోందని జోస్యం చెప్పారు. కేరళం పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి అక్కడ తన రెండోరోజు పర్యటనలో భాగంగా ఇవాళ కొచ్చిన్‌లో యూడీఎఫ్ కూటమి మేనిఫెస్టోను స్థానిక నేతలతో కలిసి విడుదల చేశారు. మొత్తం ఐదు గ్యారెంటీలతో ఈ మేనిఫెస్టోను రూపొందిచారు. ఈ సందర్భంగా కేరళం సీఎంపై ఆయన ఘాటు విమర్శలు చేశారు. ఈ సందర్భంగా కేరళం సీఎం పినరయి విజయన్‌కు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ ప్రజాపాలన నడుస్తోంది మా రాష్ట్రానిక వచ్చి ఆరు గ్యారెంటీలు ఎలా అమలవుతున్నాయో వచ్చి చూడాలని చాలెంజ్ చేశారు. తెలంగాణలో మేము పాలకులుగా కాకుండా సేవకులంగా పని చేస్తున్నామని ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మాకు మద్దతు తెలిపారన్నారు. తెలంగాణలో 67,173 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. రైతుల రుణాల మాఫీ చేశామన్నారు. రైతు భరోసాకు రూ. 18 కోట్లు ఇచ్చినట్లు వెల్లడించారు. నాకు మంత్రిగా అనుభవం లేకపోయినా ప్రజల జీవితాలను చూసిన అనుభవం ఉందన్నారు. కేళం మరో తెలంగాణ కాబోతోందన్నారు. 'కేరళ గెలుస్తుంది – యూడీఎఫ్ నడిపిస్తుంది'అక్కడ తన రెండోరోజు పర్యటనలో భాగంగా ఇవాళ కొచ్చిన్‌లో యూడీఎఫ్ కూటమి మేనిఫెస్టోను స్థానిక నేతలతో కలిసి విడుదల చేశారు. మొత్తం ఐదు గ్యారెంటీలతో ఈ మేనిఫెస్టోను రూపొందిచారు. ఈ సందర్భంగా కేరళం సీఎంపై ఆయన ఘాటు విమర్శలు చేశారు. అనే నినాదంతో 'ఇందిర గ్యారెంటీ' పేరుతో పలు ఆకర్షణీయమైన పథకాలను తమ ఎన్నికల హామీలుగా యూడీఎఫ్ ప్రకటించింది.అక్కడ తన రెండోరోజు పర్యటనలో భాగంగా ఇవాళ కొచ్చిన్‌లో యూడీఎఫ్ కూటమి మేనిఫెస్టోను స్థానిక నేతలతో కలిసి విడుదల చేశారు. మొత్తం ఐదు గ్యారెంటీలతో ఈ మేనిఫెస్టోను రూపొందిచారు. ఈ సందర్భంగా కేరళం సీఎంపై ఆయన ఘాటు విమర్శలు చేశారు.మహిళా సంక్షేమం కింద కేఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. కళాశాల విద్యార్థినులకు నెలకు రూ.1,000 ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చారు. సామాజిక పెన్షన్ పథకం కింద సంక్షేమ పెన్షన్లను రూ.3,000 కు పెంపు, మాజీ ముఖ్యమంత్రి ఉమ్మన్ చాందీ పేరుతో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య భీమా కల్పించనున్నట్లు తెలిపారు. వ్యాపారాలు ప్రారంభించే యువతకు రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు. నిరుద్యోగుల కోసం 'జాబ్ వాచ్ టవర్', యువశ్రీ పథకం అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు బెడ్ పొందడం ప్రాథమిక హక్కుగా (ఎవరూ నేలపై పడుకోవాల్సిన అవసరం ఉండదు) మారుస్తామని ప్రకటించారు.

# ఓవర్సీస్‌లో 'రాకాస' జోరు..

## 350కి పైగా థియేటర్లలో భారీ విడుదలకు ప్లాన్



యంగ్ హీరో సంగీత్ శోభన్ నటిస్తున్న కొత్త చిత్రం 'రాకాస'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈసినిమాకు సంబంధించి తాజాగా ఓ కీలక అప్డేట్ వచ్చింది. ఈ మూవీ ఓవర్సీస్ థియేట్రికల్ హక్కులను ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ అథర్వణ భద్రకాళి పిక్చర్స్ సొంతం చేసుకుంది. అమెరికా, యూరప్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో కలిపి ఏకంగా 350కి పైగా థియేటర్లలో ఈ చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఓవర్సీస్ పంపిణీలో మంచి పేరున్న ఈ సంస్థ 'రాకాస'ను గ్రాండ్‌గా రిలీజ్ చేస్తుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఇటీవల విడుదలైన 'రాకాస' గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పటివరకు 1.8 మిలియన్లకు పైగా వ్యూస్‌తో యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. ఈ గ్లింప్స్‌లోని విజువల్స్, అనుదీప్ దేవ్ అందించిన నేపథ్య సంగీతం సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. టెక్నికల్‌గా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని గ్లింప్స్ స్పష్టం చేసింది. ఈ క్రేజ్ కారణంగానే ఓవర్సీస్‌లోనూ సినిమాకు భారీ డిమాండ్ ఏర్పడింది. ట్రేడ్ వర్గాల్లోనూ ఈ చిత్రంపై పాజిటివ్ బజ్ నెలకొంది. 'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' వంటి వరుస విజయాల తర్వాత సంగీత్ శోభన్ నుంచి వస్తున్న సినిమా కావడంతో 'రాకాస'పై యూత్‌లో ప్రత్యేక ఆసక్తి ఉంది. ఈ చిత్రంలో నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తోంది. గతంలో సంగీత్ శోభన్‌తో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' వెబ్ సిరీస్‌ను తెరకెక్కించి విజయంఅందుకున్న మానస శర్మ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ హిట్ కాంబినేషన్ రిపీట్ అవుతుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. అంతేకాకుండా, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను వంటి అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రల్లో నటిస్తుండటం సినిమాకు అదనపు బలంగా మారింది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎడిటింగ్, సౌండ్ డిజైన్ వంటి తుది మెరుగులపై చిత్ర బృందం దృష్టి సారించింది. స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేశ్ కుమార్ బన్సాల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజు ఎదురోలు సినిమాటోగ్రఫీ, అన్వర్ అలీ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా 'రాకాస' చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

# సినిమా

# 'ఫౌజీ'తో మళ్లీ యాక్షన్‌కు రెడీ



రెబల్ స్టార్ కృష్ణంరాజు నట వారసుడిగా సినీ పరిశ్రమలో అడుగుపెట్టి, ప్రస్తుతం భారతదేశంలోనే అతిపెద్ద సూపర్‌స్టార్లలో ఒకరిగా ఎదిగారు ప్రభాస్. ఇప్పుడు వరుస పాన్ ఇండియా చిత్రాలతో అభిమానుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. భారీ బడ్జెట్ సినిమాలు, దేశవ్యాప్త విడుదలలు, అంతర్జాతీయ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకున్న కథలతో ఆయన రేంజ్ మరింత పెరుగుతోంది. సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా వందల కోట్ల వసూళ్లు సాధించడం ప్రభాస్ ప్రత్యేకతగా ట్రేడ్ వర్గాలు చెబుతుంటాయి. ఇలాంటి సమయంలో ఆయన నటిస్తున్న తాజా చిత్రం ఫౌజీ షూటింగ్‌లో స్వల్ప ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ప్రభాస్ కింద పడిపోవడంతో చేతులకు చిన్న గాయాలు అయినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. చిత్రబృందం వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించగా, గాయాలు తీవ్రంగా లేవని తెలిసింది. వైద్యులు ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రభాస్ సురక్షితంగానే ఉన్నారని, త్వరలోనే మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నారని యూనిట్ తెలిపింది. ఈ వార్తతో అభిమానులు తొలుత ఆందోళన చెందగా, గాయాలు చిన్నవేనని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. 'ఫౌజీ' చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో సీతారామంతో ప్రశంసలు అందుకున్న ఆయన, ఈసారి మరింత ఎమోషన్‌తో కూడిన యాక్షన్ డ్రామాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని టాక్. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారని సమాచారం. దేశభక్తి, ప్రేమ, త్యాగం వంటి అంశాలతో కథ నడుస్తుందని తెలుస్తోంది. గుర్రపు స్వారీతో కూడిన హై వోల్టేజ్ చేజింగ్ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలవనుందని, భారీ సెట్స్ మరియు విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సన్నివేశాలను రూపొందిస్తున్నారని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్రంలో ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇదిలా ఉండగా ప్రభాస్ తదుపరి చిత్రం స్పిరిట్‌పై కూడా భారీ అంచనాలే ఉన్నాయి. ఈ చిత్రానికి సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తుండగా, పోలీస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రీ నటిస్తుండగా, టి-సిరీస్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదల తేదీని ప్రకటించగా, ఈ చిత్రం వచ్చే ఏడాదిమార్చి 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ది రాజా సాబ్‌తో ఆశించిన ఫలితంఅందుకోలేకపోయిన ప్రభాస్‌చేతిలో ప్రస్తు తం ఫౌజీ, స్పిరిట్‌తో పాటు సలార్ 2, కల్కి 2 వంటి భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ వరుస చిత్రాలతో ప్రభాస్ రేంజ్ మరింత పెరగడం ఖాయమనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# వారణాసిలో శివభక్తుడిగా కనిపిస్తా: ప్రకాశ్ రాజ్




భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం పాన్ వరల్డ్ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు సినిమా విషయాలపై గోప్యత పాటించిన రాజమౌళి, ఇటీవల ఒక్కో అప్డేట్‌ను బయట పెడుతూ అభిమానుల్లో హైప్‌ను మరింత పెంచుతున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండగా, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో నటిస్తోంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ'పాత్రలో కనిపించనున్నాడు. ఈ ముగ్గురు ప్రధాన పాత్రల ఫస్ట్ లుక్స్‌ను ఇప్పటికే చిత్రబృందం విడుదల చేయగా, టైటిల్ టీజర్ ద్వారా 'వారణాసి వరల్డ్' ఎలా ఉండబోతుందో ఒక విజువల్ శాంపిల్‌ను చూపించారు. ఓ హాలీవుడ్ ఇంటర్వ్యూలో రాజమౌళి సినిమా జానర్, కథ నేపథ్యంపై స్వల్ప హింట్స్ కూడా ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఈ చిత్రంలో రామాయణానికి సంబంధించిన ఓ ఎపిసోడ్ కూడా ఉండబోతుందని రాజమౌళి స్వయంగా వెల్లడించారు. కొన్ని నిమిషాల పాటు మహేష్ బాబు శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. ఆ ఎపిసోడ్ షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యిందని, ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయని సమాచారం. ఈ అంశం సినిమా మీద అంచనాలను మరింత పెంచింది. ఇక తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ సినిమాలో నటిస్తున్న విషయం కొంతకాలం క్రితమే వెల్లడించగా, ఇప్పుడు తన పాత్రను కూడా స్వయంగా బయటపెట్టారు. ఇటీవల ఓ న్యూస్ ఛానల్ డిబేట్‌లో పాల్గొన్న ఆయన, 'వారణాసి' చిత్రంలో తాను మహా శివభక్తుడి పాత్ర పోషిస్తున్నానని తెలిపారు. ఈ పాత్ర తన నటనా జీవితంలో మరో ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రకాశ్ రాజ్ గతంలో రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'విక్రమార్కుడు' చిత్రంలో నటించారు. అలాగే మహేష్ బాబుతో 'రాజకుమారుడు' నుంచి 'గుంటూరు కారం' వరకు అనేక హిట్ చిత్రాల్లో కలిసి నటించారు. వీరిద్దరి కాంబినేషన్‌కు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆదరణ ఉంది. గతంలో 'ఢమరుకం' చిత్రంలో శివుడి పాత్రలో కనిపించిన ప్రకాశ్ రాజ్, ఇప్పుడు శివభక్తుడిగా నటించడంవిశేషం. ప్రస్తుతం 'వారణాసి' తదుపరి షెడ్యూల్‌కు చిత్ర బృందం సిద్ధమవుతోంది. విజువల్ గ్రాండియర్, మైథాలజీ ఎలిమెంట్స్, యాక్షన్ అడ్వెంచర్ మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సమ్మర్ సీజన్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అభిమానులు మాత్రం ఈ సినిమాను భారతీయ సినిమా గర్వంగా నిలిచే ప్రాజెక్ట్‌గా భావిస్తూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నేను ఇండియాలోనే ఉండాలనుకుంటున్నా



సౌత్ నుంచి బాలీవుడ్ వరకు వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి తాప్సీ పన్ను మరోసారి తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. 2010లో కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన ఝుమ్మంది నాదం సినిమాతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన ఆమె, 'మిస్టర్ పర్ఫెక్ట్', 'వీర', 'మొగుడు', 'దరువు', 'షాడో','గుండెల్లో గోదారి' వంటి చిత్రాల్లో నటించారు. అయితే తెలుగులో ఆశించిన స్థాయిలో విజయాలు అందుకోలేకపోవడంతో బాలీవుడ్‌పై దృష్టి సారించారు. హిందీ చిత్రసీమలో మాత్రం తాప్సీ తన కెరీర్‌ను పూర్తిగా మలుచుకున్నారు. గ్లామర్ పాత్రలకు భిన్నంగా కథా ప్రాధాన్యత గల పాత్రలను ఎంచుకుంటూ నటనతో ప్రత్యేక గుర్తింపుపొందారు. ముఖ్యంగా పింక్,నామ్ శభాన, థప్పడ్, ముల్క్ వంటి సినిమాలతో ఆమె నటిగా తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. లేడీ ఓరియెంటెడ్ కథలను ఎంచుకోవడం ఆమె ప్రత్యేకతగా మారింది. ఇటీవల ఓ ప్రముఖ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తాప్సీ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాపిడ్ ఫైర్ రౌండ్‌లో "మీకు ఇష్టమైన రాజకీయ నాయకుడు ఎవరు? నరేంద్ర మోదీనా? లేక రాహుల్ గాంధీనా?" అనే ప్రశ్న ఎదురవ్వగా తాప్సీ నవ్వుతూ మోదీ ఫోటో వైపు చేతులు జోడించి నమస్కారం చేశారు. వెంటనే "నాకు ఇంకా ఈ దేశంలోనే ఉండాలని ఉంది" అంటూ చమత్కారంగా సమాధానం ఇచ్చారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. కొందరు ఆమె చమత్కారాన్ని మెచ్చుకుంటూ స్మార్ట్‌గా హ్యాండిల్ చేసిందని అభిప్రాయపడుతుండగా, మరికొందరు ఈ వ్యాఖ్యలను రాజకీయ కోణంలో విశ్లేషిస్తూ ట్రోలింగ్‌కు దిగుతున్నారు.
అభిమానులు మాత్రం తాప్సీ ఎప్పటిలాగే బోల్డ్‌గా మాట్లాడిందని ఆమెకు మద్దతు ఇస్తున్నారు. ఇక గతంలో కూడా తాప్సీ టాలీవుడ్‌పై చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. తెలుగులో హీరోయిన్‌లకు సరైన ప్రాధాన్యం ఉండదని, మహిళా పాత్రలకు కథలో బలం తక్కువగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. తాజాగా "నేను ఇండియాలోనే ఉండాలనుకుంటున్నా" అన్న ఒక్క మాటతో మళ్లీ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చారు. ఆమె కామెంట్స్‌పై ఇంకా చర్చ కొనసాగుతూనే ఉంది.

# పొరపాటుగా మాట్లాడాను.. క్షమించండి



తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ సినీ నటి త్రిషపై తాను చేసిన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన త్రిషకు క్షమాపణ చెప్పారు. పొరపాటుగా ఆ వ్యాఖ్యలు చేశానని, తనను క్షమించాలని కోరారు. తనపై ఆయన చేసిన వ్యాఖ్యల పట్ల నటి త్రిష తీవ్రంగా స్పందించారు. రాజకీయాల్లో ఉన్నతస్థానంలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడతారని తాను అనుకోలేదని, సంబంధం లేని విషయాల్లోకి తనను లాగవద్దని త్రిష మండిపడ్డారు. త్రిష స్పందించిన కొద్దిసేపటికే నైనార్ నాగేంద్రన్ తన వ్యాఖ్యల పట్ల విచారం వ్యక్తం చేశారు. "ఇవి పొరపాటున చేసిన వ్యాఖ్యలు. బీజేపీ అఖిల భారత మహిళా విభాగం నాయకురాలు వానతి శ్రీనివాసన్, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలై నాతో ఈ వ్యాఖ్యల గురించి మాట్లాడారు. నా వ్యాఖ్యల పట్ల బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నాను" అని నాగేంద్రన్ ప్రకటన విడుదల చేశారు.తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎవరి మనసును బాధపెట్టే ఉద్దేశం తనకు లేదని, అలాగే ఎవరి మనసును బాధపెట్ట కూడదనే అనుకుంటానని అన్నారు. కాగా, ఇటీవల బహిరంగ సభలో నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ బీజేపీపై విమర్శలు గుప్పించారు.

Printer, Published and Owned by AMBATI PUBLICATIONS at H.No. 8-3-214, Mallikarjun Nagar, Godavarikhani, Dist. Peddapalli. Telangana State - 505 209."
Printers : Ganesh Offset Printers, Godavarikhani. Editor: P. Ramakrishna, RNI No. TELTEL/2021/02031, email : yadavpolaveni123456@gmail.com, Mobile : 7396644411